ఉత్సాహంగా 'రన్ ఫర్ రోడ్ సేఫ్టీ'

గాడియం స్కూల్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం 'రన్ ఫర్ రోడ్ సేఫ్టీ' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేశ్ జెండా ఊపి ప్రారంభించారు. సురక్షితమైన, బాధ్యతాయుతమైన సమాజం కావాలంటే రహదారి భద్రత చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. 2కే, 5కే, 10కే రన్ మూడు విభాగాలుగా జరిగిన పోటీల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బంది సహా 1000 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

- హైదరాబాద్, ఆట ప్రతినిధి

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

అంబర్‌పేట, జనవరి 25 : ఉరివేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. నల్లకుంట బాయమ్మగల్లీలో నివాసముంటున్న వి.విజయ్, స్వరూపల పెద్ద కుమారుడు అఖిల్ నారాయణగూడలోని ఆకాశ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల కుటుంబ సభ్యులు తిరుపతి వెళ్లి వచ్చారు. తిరుపతి టూర్‌లో ఉన్నప్పుడు అఖిల్ చదువుతున్న కళాశాల నుంచి వారికి ఫోన్ వచ్చింది. అఖిల్ కళాశాలకు ఎందుకు రాలేదని, వచ్చి పుస్తకాలు తీసుకొని వెళ్లాలని చెప్పారు. శనివారం పుస్తకాలు తెచ్చుకోమని తల్లిదండ్రులు అఖిల్‌కు చెప్పగా, తనకు ఒంట్లో బాగలేదని, మీరు వెళ్లి తీసుకురమ్మని తల్లిదండ్రులకు చెప్పాడు. వారు కాలేజీకి వెళ్లిన వెంటనే మధ్యాహ్నం 12 గంటల సమయంలో అఖిల్ చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులు కాలేజీ నుంచి వచ్చి చూసేసరికి ఫ్యానుకు వేలాడుతూ కనిపించాడు. వెంటనే కిందకు దించి దవాఖానకు తీసుకువెళ్లగా అప్పటికే చనిపోయాడని వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పోచారంలో హైడ్రా కూల్చివేతలు

నారపల్లిలోని దివ్య లేఅవుట్ చుట్టూ అక్రమంగా 4కి.మీ మేర ప్రహారీ

ప్లాట్ల యజమానులు, స్థానికుల ఫిర్యాదు మేరకు విచారణ..

నిబంధనలు ఉల్లంఘించిన నల్ల మల్లారెడ్డి

భారీ పోలీస్ బందోబస్తు మధ్య నేలమట్టం

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని దివ్యలేఅవుట్ ప్రహారీని కూల్చేస్తున్న హైడ్రా

సిటీబ్యూరో, జనవరి 25(నమస్తే తెలంగాణ):

మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి వద్ద దివ్యనగర్ లేఅవుట్‌లో రహదారులను మూసేసి అక్రమంగా నిర్మించిన భారీ ప్రహారీని హైడ్రా ఆధ్వర్యంలో శనివారం కూల్చేశారు. ఎన్ఎంఆర్ సంస్థ యజమాని నల్లమల్లారెడ్డి దాదాపు 200 ఎకరాల్లో 2,218 ప్లాట్లుగా విస్తరించిన దివ్య లేఅవుట్ చుట్టూ 4కిలోమీటర్ల మేర ప్రహారీ నిర్మించారు. దివ్య లే అవుట్‌లో ఉన్న తమ ప్లాట్లను చూడడానికి వెళ్లే అవకాశం లేకుండా నల్లమల్లారెడ్డి చేస్తున్నారంటూ ఇటీవల ప్లాట్ల యజమానులు ఇచ్చి న ఫిర్యాదుల మేరకు హైడ్రా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కూల్చివేతలు చేపట్టింది. శనివారం వేకువ జామునుంచే మొదలైన కూల్చివేతల్లో 12హెవీ బుల్డోజర్లను వినియోగించి భారీ పోలీస్ బందోబస్తు మధ్య ప్రహారీతో పాటు ఇతర నిర్మాణాలను కూల్చివేసి రహదారులను తెరిచారు. దీంతో 17 కాలనీలు, లేఅవుట్లకు దారులు తెరుచుకున్నాయని హైడ్రా అధికారులు చెబుతున్నారు. ఈ లేఅవుట్ ప్రహారీ వల్ల చుట్టు పక్కల ప్రజలతో పాటు అందులో ప్లాట్లు కొనుగోలు చేసిన సింగరేణి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. కూల్చివేతలకంటే ముందు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈనెల 8న క్షేత్రస్థాయిలో దివ్యలేఅవుట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ తర్వాత 23న హైడ్రా ప్రధాన కార్యాలయంలో ఇరు పక్షాలతో చర్చించిన కమిషనర్ స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎన్ఎంఆర్ ఆక్రమణ గురించి ధ్రువీకరించడంతో ప్రహారీ నిర్మాణానికి అనుమతులు లేవని నిర్ధారించారు. దివ్యనగర్ లేఅవుట్‌లో ఉన్న ప్లాట్లలో 30శాతం ప్లాట్లు నల్లమల్లారెడ్డివేనని, మిగతావాటిలో వెయ్యిమంది వరకు సింగరేణి ఉద్యోగులు కొనుగోలు చేశారని హైడ్రా అధికారులు చెప్పారు. ఎన్ఎంఆర్ యజమాని నల్లమల్లారెడ్డి ఈ లేఅవుట్లలో 40 అడుగులు, 50 అడుగులు, 25 అడుగుల రహదారులు మూసేసి అడ్డంగా గేట్లు పెట్టారని, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసి లేఅవుట్ల లోకి తమను రానివ్వడం లేదని సింగరేణి కార్మికుల ఫిర్యాదు మేరకు ఈ కూల్చివేతలు చేపట్టారు.

నిబంధనలు ఉల్లంఘించారనే కూల్చేశాం: హైడ్రా కమిషనర్

పోచారం మున్సిపాలిటీ పరిధిలో ప్రహారీ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. నల్లమల్లారెడ్డి తన లేఅవుట్‌కు భద్రత పేరిట 200 ఎకరాల చుట్టూ నాలుగు కిలోమీటర్లమేర కాంపౌండ్‌వాల్ కట్టారని, అన్ని విషయాల్లో నిబంధనలు ఉల్లంఘించారని రంగనాథ్ తెలిపారు. పదుల ఎకరాల్లో ప్రభుత్వ భూమిని లాక్కొని ఎన్ఎంఆర్ సంస్థ కాంపౌండ్ వాల్ కట్టిందని.. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని ఆయన పేర్కొన్నారు. సుప్రీం కోర్టు తీర్పులు, మున్సిపల్ చట్టాల ప్రకారం రహదారులకు ఆటంకం కల్పించే విధంగా ఏవైనా కట్టడాలు చేపడితే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేయవచ్చని, ఈ క్రమంలోనే దివ్యలేఅవుట్ చుట్టూ ఉన్న ప్రహారీని కూల్చేశామని రంగనాథ్ తెలిపారు. సర్వే నంబర్ 66లో 6.06 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా నల్లమల్లారెడ్డి కబ్జా చేశారని స్థానికులు చేసిన ఫిర్యాదుపై హైడ్రా విచారణ చేపట్టిందని, ఈ భూమి స్వాధీనంతో పాటు కబ్జాకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని రంగనాథ్ పేర్కొన్నారు.

ప్రమాదానికి కారణమైన కారు

వేగంగా నడిపి ప్రాణం తీసి

ఫుట్‌పాత్‌పైకి దూసుకెళ్లిన కారు

ఒకరి మృతి, మరో ఇద్దరికి గాయాలు

బంజారాహిల్స్, జనవరి 25: అర్ధరాత్రి వేళ మితిమీరిన వేగంతో వెళ్తుండగా కారు అదుపుతప్పి ఫుట్‌పాత్ మీదకు దూసుకెళ్లడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం..నిజామాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారి కొడుకు హర్షవర్ధన్ సాదుల 'అర్జున్ దేవర' అనే సినిమాలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. స్నేహితులతో పాటు బంజారాహిల్స్ రోడ్ నం.13లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి 1గంట ప్రాంతంలో స్నేహితుడు వంశీతో కలిసి మద్యం తాగుతున్న హర్షవర్ధన్‌కు రాకేశ్ అనే మరో స్నేహితుడు ఫోన్ చేశాడు.. తాను జూబ్లీహిల్స్‌లోని పబ్‌లో మద్యం సేవించి బయటకు వచ్చానని, పికప్ చేసుకునేందుకు ఎవరినైనా పంపాలని కోరాడు. దీంతో స్నేహితుడు మాడే కార్తిక్, కెమెరామెన్ సాంకేత్ శ్రీనివాస్ అలియాస్ తేజలు హర్షవర్ధన్‌కు చెందిన మహేంద్ర థార్ కారులో బయలు దేరారు. బంజారాహిల్స్ రోడ్ నం.12, కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్‌కు వెళ్తున్నారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సర్కిల్‌కు సమీపంలోకి రాగానే అతివేగంతో ఉన్న కారు అదుపు తప్పి ఎడమవైపు ఉన్న ఫుట్‌పాత్‌పైకి ఎక్కి పల్టీ కొట్టింది. దీంతో ఫుట్‌పాత్ మీద నిద్రిస్తున్న గుర్తుతెలియని వ్యక్తి(45) అక్కడిక్కడే మృతిచెందగా మరో ఇద్దరు వ్యక్తులు గాయాలపాలయ్యారు. మృతుడితో పాటు గాయపడిన వ్యక్తులు యాచకులు కావచ్చని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదం జరగడంతో కారు నడిపిస్తున్న కార్తిక్‌తో పాటు తేజ కారును అక్కడే వదిలిపెట్టి పారిపోయారు. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ ఏసీపీ సామల వెంకట్‌రెడ్డి, ఎస్ఐ రమేశ్.. ఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించారు. ప్రమాదంలో మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తిని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కాగా ప్రమాదానికి కారణమైన కార్తిక్, తేజలతో పాటు కారు యజమాని హర్షవర్ధన్, తదితరులను బంజారాహిల్స్ పోలీసులు శనివారం సాయంత్రం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆందోళన చేస్తున్న ప్రైవేటు క్యాబ్ డ్రైవర్లు

ఎయిర్‌పోర్టులో ప్రైవేటు క్యాబ్ డ్రైవర్ల ఆందోళన

శంషాబాద్ రూరల్, జనవరి 25 : ఎయిర్‌పోర్టులోకి ప్రైవేటు క్యాబ్‌లను అనుమతించకపోవడంతో శనివారం డ్రైవర్లు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు రోజులుగా ఎయిర్‌పోర్టులోకి ప్రైవేటు క్యాబ్‌లను అనుమతించడంలేదని, ఉన్నతాధికారులు స్పందించి క్యాబ్‌లు లోనికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరిగా తమను డిపార్చర్‌లోకి అనుమతి ఇవ్వాలన్నారు. క్యాబ్‌లకు అనుమతి ఇవ్వకపోతే నగరం నుంచి ప్రయాణికులను తీసుకొచ్చి మధ్యలోనే వదిలివేయాలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎయిర్‌పోర్టులోకి అనుమతి ఇవ్వాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.

ఈవీ షోరూంలో షార్ట్ సర్క్యూట్..

బండ్లగూడ, జనవరి 25 : షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఈవీ షోరూంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌గూడ బాపుఘాట్ రోడ్‌లో ఉన్న అడమ్స్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం షోరూంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా శనివారం మంటలు చెలరేగాయి. వెంటనే స్పందించిన స్థానికులు పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ.. 25 బైకుల వరకు అగ్నికి ఆహుతి అయినట్లు పేర్కొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటు పడాలి

అబిడ్స్, జనవరి 25 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు విద్యార్థులు పాటు పడాలని జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. తోప్‌ఖాన కుంట రోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించగా పలువురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రాకేష్ జైస్వాల్ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శశికళ, సుధీర్ కుమార్, మయూర్ కాలేకర్, కాజల్, రామకృష్ణ, సందీప్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

టిప్పర్ బోల్తా .. డ్రైవర్ మృతి

మన్సూరాబాద్, జనవరి 25: టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివచరణ్ (25) ప్రస్తుతం హయత్‌నగర్ ప్రాంతంలో ఉంటూ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ట్రాన్సిట్ మిక్సర్ వాహనం (టీఎస్30 టీఏ5926) తీసుకుని శుక్రవారం సాయంత్రం 4:20 గంటలకు తారామతిపేట, సద్దుపల్లి నుంచి మరిపల్లికి బయలుదేరాడు. వాహనం అతివేగంగా నడపడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ శివచరణ్ అక్కడిక్కడే మృతి చెందాడు. గాయపడిన క్లీనర్ మున్నాలాల్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



డబ్బుల కోసమే వ్యాపారి హత్య

18న కాచిగూడలో కిడ్నాప్,

19న ఖమ్మం జిల్లాలో దారుణం...

ప్రధాన నిందితుడు అరెస్ట్..

పరారీలో మరో ముగ్గురు

మారేడ్‌పల్లి, జనవరి 25: పాన్ మసాలా వ్యాపారిని నగరంలో కిడ్నాప్‌చేసి, ఖమ్మం జిల్లాలో హత్యకు పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని కార్ఖానా పోలీసులు అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... కార్ఖానా, విక్రమ్‌పురికి చెందిన బొల్లు రమేశ్ (51), జననీ భార్యాభర్తలు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. రమేశ్.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పాన్ మసాల వ్యాపారం చేస్తుంటాడు. ఈ నెల 18న రమేశ్ ఆఫీసుకు వెళ్లి రాకపోవడంతో 19న అతని భార్య జననీ కార్ఖానా పోలీస్ స్టేషన్‌లో కేస్ అవెన్యూ కాలనీ, బంజ్లగూడ, చాంద్రాయగుట్ట ప్రాంతానికి చెందిన సయ్యద్ సజ్జాద్ అహ్మద్‌ఖాన్‌పై అనుమానం ఉందని ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. మరో ముగ్గురితో కలిసి రమేశ్‌ను హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు. వెంటనే నిందితుడు అహ్మద్ ఖాన్‌ను తీసుకొని ఖమ్మం జిల్లా, కూసుమంచిలో హత్యకు గురైన ఘటనా స్థలానికి తీసుకెళ్లి పరిశీలించారు. మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతుండడంతో స్థానిక ప్రభుత్వ వైద్యులను పిలిపించి ఘటనా స్థలంలో పోస్టుమార్టం నిర్వహించారు. శనివారం ప్రధాన నిందితుడు సయ్యద్ సజ్జాద్ అహ్మద్ ఖాన్‌ను రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నారు.

పాన్‌మసాలా డబ్బులు ఇస్తామని ..

పాన్ మసాల వ్యాపారి బొల్లు రమేశ్ వద్దకు ఈ నెల 18న ప్రధాన నిందితుడు అహ్మద్‌ఖాన్‌తో పాటు ఒబైద్ మీర్జా, ఫర్వేజ్‌లతో పాటు మరో వ్యక్తి వెళ్లాడు. సూమారు రూ.6లక్షల పాన్ మసాల సరుకును కొనుగోలు చేశారు. రమేశ్‌వద్ద అధిక సంఖ్యలో డబ్బులు ఉన్నాయని గుర్తించిన నిందితులు... డబ్బులు ఇస్తామని కాచిగూడకు రమ్మని చెప్పగా రమేశ్ అక్కడికి వెళ్లాడు. అక్కడ రమేశ్‌ను కారులో ఎక్కించుకొని కాళ్లు, చేతులు కట్టేసి కిడ్నాప్ చేశారు.రమేశ్ అకౌంట్ నుంచి రూ.15లక్షలను వారి అకౌంట్‌కు బదిలీ చేసుకున్నారు. అయితే.. రమేశ్‌ను వదిలివేస్తే తమ విషయం బయట పడుతుందని ఈ నెల 19న ఉదయం తెల్లవారుజామున ఖమ్మం జిల్లా కూసుమంచి మం డలం, లింగారు తండా సమీపంలోని మిర్చితోటలోకి తీసుకెళ్లిహత్యచేసి పారిపోయారు. అనంతరం మిర్చితోట యజమాని గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించా రు. అదే సమయంలో కార్ఖానా పోలీసులు సైతం ప్రధాన నిందితుడిని తీసుకుని ఘట నా స్థలాన్ని పరిశీలించి.. హత్యకు గురైన వ్యక్తి రమేశ్ అని గుర్తించారు.

బొల్లు రమేశ్ (ఫైల్)

వైద్యుల నిర్లక్ష్యంతోనే వ్యక్తి మృతి

బొల్లారం, జనవరి 25 : వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే వ్యక్తి మృతి చెందాడని మృతుని బంధువులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటన శనివారం బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..బోయిన్‌పల్లికి చెందిన మధుసూదన్ గౌడ్(54) శుక్రవారం ఉదయం కడుపు నొప్పితో బాధపడుతుండగా బోయిన్‌పల్లిలోని ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకువెళ్లారు. శనివారం ఉదయం మధుసూదన్ గౌడ్ భార్య..భర్తను చూస్తానని చెప్పగా వైద్యులు చనిపోయాడని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాడని బంధువులు, కుటుంబ సభ్యులు మృతదేహంతో దవాఖాన ముందు ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు దవాఖానకు చేరుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



జాతీయ ఓటర్ దినోత్సవంలో రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు

జాతీయ ఓటర్ దినోత్సవం

కార్వాన్, జనవరి 25 : టు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్ అన్నారు. జాతీయ 15వ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వారి ఓటు ప్రాముఖ్యతపై ఒక వ్యంగ్య నాటక రూపం ప్రదర్శించారు. అనంతరం నమూనా ఓటింగ్ విధానాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు, అధ్యాపకులు తమతమ ఓటు హక్కును వినియోగించుకునే పద్ధతిని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సరస్వతమ్మ, డైరెక్టర్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ లోక పావనిలతో పాటు రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రత్న కుమారి, డాక్టర్ అడెపు రాజేశ్వర్, డాక్టర్ శంకర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

OLD AGE HOME



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-326937

★సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. NT-339216

TOURS & TRAVELS

★మహా కుంభమేళా A/c స్లీపర్ బస్ Hyd. నుంచి ప్రతి గురువారం బయలుదేరును & కాశీ, అయోధ్య, నైమిశారణ్యం, నేపాల్ యాత్రలు. Ph: 7032000178 - SKVM టూర్స్. NT-338999

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

PLOT FOR SALE

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★JB's INFRA PROJECTS offering Highway Facing HMDA, DTCP Plots Kongarakalan, Ibrahimpatnam, Mall, Choutuppal. Bank Loan avilable. Call for more details: 9985247475. NT-338993

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

PLOT FOR SALE

★చౌటుప్పల్ దగ్గర హైవే వెంచర్ ప్లాట్లు HMDA, RERA అప్రూవ్డ్ గజం (21,999/-) ఆఫర్ రేటు 17,999/- కొద్దిరోజులు మాత్రమే. బ్యాంక్ లోన్. Ph: 9396882299. NT-329051

★కమర్షియల్ Plots for సేల్: శ్రీశైలం హైవే ఫేసింగ్ @ కందుకూరు గేటెడ్ కమ్యూనిటీ Near ఫ్యూచర్ సిటీ, 4th సిటీ. Ph: 9849905169, 8008193643. NT-326643

★Wanted Reg. clear Plot 300 Sq.yards Moinabad, Chevella. Genuine Seller may Contact: USA WhatsApp: 8153429593. NT-337384

★West Facing 200 yards at Suryanagar, Govt. Hospital, Second Bit Plot, 45K per yard. 9492198738. NT-326949

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ।। డె।। స్పాట్ రిజి।। విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు ''ఓపెన్ ప్లాట్లు'' మరియు ''వ్యవసాయ భూములు'' అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్హాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

FLAT FOR SALE

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2&3 BHK, 1000-1550 Sft. @ 5,500/- per Sft. Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-326948

★3 BHK Flat 1557 Sft. E/F in Gated Community 90L lumpsum with Amenities & Car Parking, Mallapur: 9492198738. NT-326949

★2 BHK, 900 Sft. @ 45 Lks* F.No. 203, Car Parking, R.No. 9, VT Colony, *Saroornagar, Hyd*. Ph: 8374413247. NT-337784

★2 BHK Flat, 3rd Floor, 1000 Sq.Ft. with Hall, Dining, Puja per Vastu, Near Banks, Main Road, Saleem Nagar, Malakpet. Ph: 9963554481. NT-327416

BUILDING & CONSTRUCTION

★కేవలం 1,700/- లకే per Sft. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజినీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును. 6303322780. NT-327010

HOUSE FOR SALE



★Residential / Rental Purpose Area: 133 Sq.yards, G+3, Tukaramgate, Near Indira Gandhi Statue (Monthly Rent: 45,000/-). Ph: 9989981119 / 8008006669. NT-327011

★G+2 133 yards West Facing Indp. House for Sale. Rents Receiving 60K pm. Price: 1.75 Crores. 9492198738. NT-326949

TO-LET

★Lalapet Housing Colony, Opp. Ram Theatre 2 BHK Flat No. 201, Krishna Nilayam, H.No. 12-1-4/24, 24 hrs. Water, Car Parking, with Small Family (Employees Only). Ph: 6281802696, 6281741944. NT-326935

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-337706

WANTED

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499. NT-327009-All

★Female Wardens with Graduation for Ashray Akruti (HI) Girl's Hostel, Leelanagar, Ameerpet, Hyd. Attractive Sal. with Accomodation. Age: 35 to 45 yrs. Ph: 9100779274, 9642299223. NT-99649

★రెడీమిక్స్ ప్లాంట్ కొరకు ఎలక్ట్రికల్ వర్క్స్ తెలిసిన 2–3 సంవత్సరాల అనుభవం వున్న ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ కావలెను. Qualification: ITI (Electrical), వర్క్ లొకేషన్: Gandimaisamma, హైదరాబాద్, సంప్రదించవలసిన నెంబర్: 91-8978192187. NT-Kulkarni

★Male Wardens with Graduation for Ashray Akruti (HI) Boys Hostel, Begumpet, Hyd. Attractive Sal. with Accomodation. Age: 35 to 45 yrs. Ph: 8106841115, 9000111148. NT-99650

★అనుభవంగల సూపర్‌వైజర్ జీతం: 15 వేలు; లోడింగ్ బాయ్స్: 14 వేలు; అకౌంటెంట్, హెవీ & లైట్ డ్రైవర్లు: 20 వేలు; హౌస్‌కీపింగ్ బాయ్స్: 13 వేలు కావలెను. 9100222333, 8885992363. NT-327452

★Wanted Sales Executives, Office Asst., Receptionist with Minimum 1 Year Exp. Veda Vignayana Samithi Trust, Hubsiguda, Hyd. (Find Address & Location on WhatsApp Profile). 9281414182 / 8125674182. N